పలుకుబడి కాలమది. అసత్య, అపవిత్ర కథనములు అల్లి ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులను అపనిందకు గురిచేయుట వారు ఎన్నుకున్న ఇష్టమైన పద్ధతి. ఈ వార్తలను ఎంత తెలివితో ప్రచారము చేసేవారనగా కొన్ని సందర్భాలలో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి ప్రధాన అనుచరులకు వాస్తవము తెలియనందున వాటిని ఖండించుటకు అవాకాశము లభించేది కాదు. కనుక లోలోపలే విషము వ్యాపించేది.

హ్రజత్ జైనబ్ బిన్తె జహష్ సంఘటన గురించి వయసు పెరిగిన కొద్దీ ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మానసిక కోరికలు కూడ పెరుగుచుండెనని (నవూజుబిల్లాహ్) బాధాకరమైన విమర్శ సర్ విలియమ్ మియూర్ వ్రాసినారు. హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అధిక వివాహములు నిస్సందేహంగా ఒక చరిత్రాత్మక సంఘటన. హ్రజత్ ఖదీజా తప్ప మిగతా వివాహములన్నియు వారు వృద్ధాప్యములో చేసుకున్నవే అనే విషయము కూడ చరిత్రలోని ఒక ఋజువైన విషయము. కాని వారీ వివామములు శారీరక కోరికలకు ఫలితమని నిర్ధారించుట ఒక చరిత్రకారునికి తగదు, ఒక సత్యవంతుడైన వ్యక్తికి కూడ సరితూగదు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం 25 సంవత్సరముల వయసులో 40 సంవత్సరముల పెద్ద వయస్కురాలైన మహిళను వివాహము చేసుకున్న విషయము మియూర్ గారికి తెలియనిది కాదు. అనంతరం 25 సంవత్సరముల వరకు ఈ బంధమును ఎంత చక్కగా, నమ్మకముగా నిర్వర్తించినారనగా ఇందుకు మరో ఉదాహరణ లభించదు. మక్కా ప్రజలు వారి ప్రచార కార్యక్రమాలతో విసుగు చెంది అత్బ బిన్ రబీఅ నాయకత్వములో ఒక బృందమును పంపిన విషయము మియూర్ గారికి తెలియదంటే నమ్మశక్యం కాదు. ఆ బృందము వారి సల్లంను ఇట్లు వేడుకొనెను. మీరు ప్రచారమును నిలిపివేయండి. ధనము, నాయకత్వము ఆశ చూపడంతో పాటు మీరు మా ధర్మమును నిందించడం మానుకొని తమ ఈ క్రొత్త ధర్మమును ప్రచారం చేయకుండా వుండుటకు ఒక అందమైన స్త్రీని వివాహము చేసుకోదలచినచో మేము మీరు ఇష్టపడిన అమ్మాయితో మీ వివాహము జరిపించెదము. అప్పుడు వారి వయసు కూడ ఎక్కువేమి లేకుండెను. శారీరకంగా అప్పుడు బలంగా వుండిరనే విషయములో కూడ సందేహం లేదు. కాని ఆ దూతకు వారిచ్చిన సమాధానము కూడ చిరిత్రలో ఒక తెరిచిన అధ్యాయము. 40 సంవత్సరముల వరకు అనగా వారు ప్రవక్తగా ప్రకటించుకొనక ముందు వరకు వారిని సత్ప్రవర్తనలు గల వ్యక్తిగా భావించేవారనే ఈ చరిత్రాత్మక సంఘటన కూడ మియూర్ గారికి తెలియనిది కాదు. ఇవన్నీ సాక్ష్యములున్నను 55 సంవత్సరముల తర్వాత ఒక వైపు వారి శారీరక శక్తులు బలహీనమగుచుండగా మరో వైపు వారి పనులు, బాధ్యతలు ఎన్నో రెట్లు పెరిగిన కాలములో వారు ప్రపంచ ఐశ్వర్యములో మునిగిపోయారని వ్రాయుట నిశ్చయముగా అసూయతో కూడిన అభిప్రాయమే. నిస్సందేహంగా ఈర్ష్యతో నిండిన అభిప్రాయమిది. వారు తమ యవ్వనమును ఎటువంటి స్థితిలో గడిపినారనగా వారి బంధుమిత్రులే కాక ఇతరులు కూడ వారిని సత్యవంతుడని సంబోధించేవారు.

హ్రజత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజి ఇట్లనిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అత్తమ్మ కూతురు కుమార్తె వివాహము జైద్‌తో చేయించిరి. కాని ఈ బంధము కొనసాగలేదు. ఇందుకు కారణము వారిట్లు వ్రాసిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు మగ సంతానము లేకుండెను. కాని ఆ దేశ చట్టము ప్రకారము వారికి జైద్ రూపంలో మగ సంతానముండెను. వారిని ముహమ్మద్ కుమారుడని ప్రజలు అనేవారు. హ్రజత్ జైనబ్ వివాహముతో శారీరకంగా కలిగిన సంతానమే నిజమైన సంతానమని అల్లాహ్ తఆలా నిర్ధారించెను. దేశ చట్టముల ప్రకారము గల సంతానము నిజమైన సంతానము కాజాలదు. ఈ విషయమును చట్టబద్ధం చేయుటకు ఒకే మార్గము మిగిలి వుండెను. అనగా హ్రజత్ జైద్ విడాకులిచ్చిన మహిళను రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వివాహమాడుట. అందుకే జైద్, వారి భార్య మధ్య గల విభేదమును అల్లాహ్ తఆలా దూరము చేయలేదు. జైద్ తమ భార్యకు విడాకులిచ్చిన తర్వాత ఆమెను రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వివాహము చేసుకోవాలని అల్లాహ్ తఆలా నిర్ణయించెను. తద్వారా దేశ చట్టముల ప్రకారము గల సంతానము నిజమైన సంతానము కాజాలదని ఋజువయ్యెను.

హ్రజత్ జైద్ బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములలో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. నుపుణులైన విల్లుకారులలో వారు పరిగణింపబడేవారు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరీసీ

